- రేషన్ స్మగ్లర్లకు కళ్లెం
- 'ఈ పాస్'తో 6,182 క్వింటాళ్ళ బియ్యం ఆదా
- గ్రామాల్లో కూడా ఈ విధానం అమలుకు రంగం సిద్ధం
- అడ్డుకునేందుకు రేషన్ డీలర్ల యత్నాలు

## బియ్యం దొంగల

# 'నోళ్లకు చిక్కం'



జిల్లాలో రేషన్ మాఫియా ప్రస్తుతం ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఇన్నాళ్లు డీలర్లు వర్ధిస్తుంటే.. ఊళ్ల మీద పడి టన్నులకు టన్నుల పేదోళ్ల బియ్యాన్ని బొక్కేసిన ఈ మాఫియా... ప్రస్తుతం బియ్యం దొరక్క అపురావురమంటోంది. ప్రభుత్వం పంపిణీ చేసిన కోటాలో 40 శాతం నల్లబజారుకు తరలించిన ఈ దొంగలకు ప్రస్తుతం కాళ్లూ చేతులు ఆడటం లేదు. ఇంతకీ పోలీసులు, విజిలెన్స్ దాడులతో వీరంతా నివ్వెరపోతున్నారా.. అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఇటీవల పౌరసరఫరాల శాఖ అమలు చేస్తున్న ఈ పాస్ విధానంతో ఈ మాఫియా మూతికి చిక్కం కట్టినట్టయింది. దొంగ కార్డుల అంతు తేలుతోంది. ఈ పాస్ అమలుతో గడచిన నెలలో 49,599 మంది లబ్ధిదారులు బియ్యం తీసుకోలేదు. దాదాపు 6,182 క్వింటాళ్ళ బియ్యం ఆదా అయింది.





నరసరావుపేట : జిల్లాలోని పౌర డిపోల్లో ఈ పాస్ విధానం అమలు చేయటంతో నరసరావుపేట, గుర జాల రెవెన్యూ డివిజన్లో రేషన్ మాఫియాకు చెక్ పడినట్టే. నెల నెలా టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని నల్లబజారుకు తరలించి, రీసైక్లింగ్ చేస్తున్న ఈ మాఫియాకు ప్రస్తుతం దుక్కలు కనిపిస్తున్నాయి. ఇక్కడి అక్రమార్కులు జిల్లాలోని డీలర్ల నుంచి ప్రతి నెల భారీగా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పోలీసులు, విజిలెన్స్ దాడులు జరిపినా ఈ రేషన్ మాఫియా లెక్కచేయలేదు. పౌరసరఫరాల శాఖ డీలర్లకు సరఫరా చేసే బియ్యం నిల్వల్లో 30 నుంచి 40 శాతం నల్లబజారుకు తరలిస్తున్నారనేది బహిరంగ రహస్యమే. ఏ పార్టీ అధికారంలో ఉన్నా రేషన్ బియ్యం బ్లాక్ మార్కెటింగ్ షరా 'మామూలు'గా మారింది. ఏ పార్టీ అధికారం మారితే ఆ పార్టీ వైపు ఈ వ్యాపారులు చేరి.. పేదల బియ్యాన్ని బొక్కేస్తున్నారు.



### ఈ పాస్ అమలుతో....

రేషన్ అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే ఈ పాస్ విధానాన్ని జిల్లాలో గత నెల ప్రవేశ పెట్టింది. దీని ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయి. ఈ పథకం ప్రారంభంలో యంత్రాలు సక్రమంగా పని చేయలేదు. సర్వర్ సామర్థ్యం చాలలేదు. దీంతో కార్డు దారులు తొలి వారంలో ఇక్కట్లు పడ్డారు. ఐతే సాంకేతిక సమస్యలను ప్రభుత్వం అధిగమించింది.

### డీలర్లలో వ్యతిరేకత

గ్రామాలలో కూడా ఈ విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దీంతో అక్రమార్కుల గుండెల్లో కలవరం తప్పలేదు. బ్లాక్ మార్కెట్‌లో బియ్యం విక్రయాలకు అలవాటు పడిన కొందరు డీ లర్లు ఈ-పాస్ విధానాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ పాస్ విధానాన్ని అడ్డుకునేందుకు రాజకీయ నాయకుల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. గ్రామాలలో కూడా ఈ విధానం అమలైతే 40 శాతం వ రకు బియ్యం నిల్వలు ఆదా అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

### దుర్వినియోగానికి అడ్డుకట్ట

గుంటూరు కార్పొరేషన్‌తో సహా అన్ని పురపాలక సంఘాల్లో ఈ పాసు విధానాన్ని అమలు చేయటంతో పెద్ద ఎత్తున బియ్యం నిల్వలు పక్కదారి పట్టకుండా అడ్డుకట్ట పడింది. ఈ పాసుతో బియ్యం బ్లాక్ మార్కెట్ను పూర్తి స్థాయిలో అరికట్టే అవకాశం కలిగినట్టు జనం భావిస్తున్నారు. కచ్చితంగా ఈ విధానాన్ని అమలు చేస్తే కొందరు డీలర్లు షాపుల నిర్వహణ నుంచి స్వచ్ఛందంగా విరమించుకొనే పరిస్థితులు కన్పిస్తున్నా యి. ఐతే కార్డు దారుల్లో ఈ విధానంపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

### దొంగ కార్డుల అంతు తేలుతోందిలా...!

గుంటూరు నగర పాలక సంస్థ, పురపాలక సంఘాల పరిధిలో 506 రేషన్ దుకాణాలలో ఈ పాస్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ దుకాణాల పరిధిలో మూడు లక్షలకు పైగా తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ పాసు విధానం ద్వారా 2.47 లక్షల మంది కార్డు దారులకు బియ్యం పంపిణీ చేశారు. వేలి ముద్రలు తదితర సాంకేతిక ఇబ్బందులతో సుమారు 7,500 కార్డు దారులకు పాత విధానంలో బియ్యం పంపిణీ చేశారు. ఈ పరిస్థితి ని కూడా ఈ నెలలో అధిగమించనున్నారు. మొత్తం మీద 2.55 లక్షల తెల్ల కార్డులకు బియ్యం పంపిణీ చే శారు. ఈ పాసు విధానం కారణంగా 49,599 కార్డు దారులు బియ్యం తీసుకోలేదు. దాదాపు 6,182 క్వింటాళ్ళ బియ్యం గత నెలలో ప్రభుత్వానికి ఆదా అయింది. గ్రా మాలలో కూడా ఈ విధానం అమలైతే భారీగా బి య్యం నిల్వలు ప్రభుత్వానికి మిగులుతాయి. ప్రజాధ నం దుర్వినియోగం కాకుండా అరికట్టే అవకాశం ఉం ది.